నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
బుధవారం
26 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



# గంజాయి పడగ..

# ఇకనైనా విరగడ?!

## గంజాయి మత్తుకు బానిసలుగా యువత - జిల్లాలో యథేచ్ఛగా రవాణా అవుతున్న వైనం

## నిఘా పెంచి నిర్మూలించాలంటున్న ప్రజలు

బాపట్ల, మేజర్‌న్యూస్: గంజాయి మత్తులో కొందరు యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. మితిమీరిన మత్తులో మహిళలపై అత్యాచారాలు ఆపై హత్యలు చేస్తూ సమాజంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గంజాయిని పూర్తిస్థాయిలో నివారిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ చేతల్లో అమలు సాధ్యపడటం లేదనే చెప్పాలి. ఏదైనా సంఘటన జరిగిన సమయాల్లో మాత్రమే పోలీస్ యంత్రాంగం కంటి తుడుపు చర్యగా తనిఖీలు చేపట్టడం పరిపాటిగా మారింది. ఒకరిద్దరును అరెస్టు చేసి ఆపై వదిలేస్తున్నట్టు ఘటనలు ఎన్నో ఉన్నాయి. కొన్ని రోజుల తర్వాత యధా రాజా తథా ప్రజా అన్న విధంగా గంజాయి విక్రయాలు సాగుతూనే ఉన్నాయి. ఇటీవల గంజాయి మత్తులో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం ఈపురుపాలెం కేంద్రంగా ముగ్గురు యువకులు అతి కిరాతకంగా అత్యాచారంతో పాటు హత్య చేయడం బాపట్ల జిల్లాతో పాటు రాష్ట్రం ఉలిక్కిపడింది. స్వయాన రాష్ట్ర హోం మంత్రి అనిత గంజాయి మత్తులో నిందితులు యువతిపై అత్యాచారంతో పాటు హత్య చేశారని మాట్లాడడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. స్వయాన రాష్ట్ర హోం మంత్రి గంజాయి ఇంకా రవాణా జరుగుతుందని, గంజాయి వాసన వస్తుందని మాట్లాడుతుంటే రాష్ట్రంలో గత ప్రభుత్వంలో గంజాయి ఏ విధంగా విక్రయాలు జరిగాయో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఎంతో ఉంది. అదే కోవలో జిల్లాలో గంజాయి వ్యాపారం జోరు సాగుతుంది. ఎక్కడ చూసినా యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా తయారు అవుతున్నారు. సాయంత్రం అయితే కొన్ని ప్రాంతాలలో గంజాయి కంపు కొడుతోంది.

జిల్లాలో ప్రధానంగా జాతీయ రహదారులు ఉండటంతో వైజాగ్ పరిసర ప్రాంతాల నుంచి గంజాయి సరఫరా చేయడానికి ఎంతో వీలైన మార్గంగా కనిపిస్తుంది. కొందరు స్వార్థపరులు అడ్డదారిలో డబ్బును సులువుగా సంపదించడానికి యువతను టార్గెట్ చేసుకొని వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదిస్తు న్నారు. అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొందరు చీకటి మాటున విక్రయాలు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వ పాలనలో అప్పటి అధికార పార్టీ నాయకుల నివాసాల్లోనే కేజీల కొద్ది నిల్వ ఉంచి అమ్మకాలు జరిపారు. ముఖ్యంగా కళాశాలలు ఉన్న ప్రాంతాలలో విద్యార్థులను గంజాయి సేవించే విధంగా ప్రోత్సహిస్తూ విద్యార్థుల వద్ద ఉన్న బంగారు ఉంగరాలు, గొలుసులు, ల్యాప్ ట్యాప్‌లు తాకట్టులు పెట్టుకుని బెదిరిస్తూ గంజాయి ఊబిలోకి లాగుతున్నారు. చిన్నగంజాం మండలంలో అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ ఎంపీటీసీ అర్ధరాత్రి సమయంలో గంజాయి విక్రయాలు చేస్తుండటంతో బాపట్ల రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. బాపట్ల పట్టణంలో గంజాయి





విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో చాలావరకు గంజాయి విక్రయాలు తగ్గిపోయాయి. గంజాయి విక్రయాలు చేసే వారిపై నిఘా పెంచి కఠినంగా వ్యవహరించడంతో కొంతమేర గంజాయి విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. అద్దంకి, చీరాల, పర్చూరు సర్కిళ్ల పరిధిలో పోలీస్‌లు గంజాయి స్థావరాలపై నిఘా ఉంచి వందల కొద్ది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను జైలుకు పంపించారు. రేపల్లె, చెరుకుపల్లి పరిసర ప్రాంతాలలో కూడా గంజాయి వాసన ఇటీవల కాలంలో కంపు కొడుతుంది. కొందరు స్వార్థపరులు తీర ప్రాంతాలకు గంజాయిని కృష్ణాజిల్లా వైపు నుండి పెనుమూడి వారిది మీదుగా రేపల్లె వైపుకు తీసుకువస్తూ కొందరు మహిళల ద్వారా తీర ప్రాంతాలలో విక్రయాలు చేయిస్తున్నారని ప్రచారం సాగుతుంది. గత కొన్ని నెలల క్రితం తెనాలికి చెందిన కొందరు విద్యార్థులు గంజాయి మత్తులో చెరుకుపల్లి సమీపంలో స్థానికులు పై వివాదం పెట్టుకోవడంతో దేహశుద్ధి చేశారు.పోలీసులకు పట్టించేందుకు ప్రయత్నం చేయడంతో మత్తులో ఉన్న యువకులు స్థానికుల కాళ్ళు పట్టుకొని బతిమిలాడడంతో పోలీసులకు పట్టించకుండా వదిలేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతం వద్ద,వేధుళ్లపల్లి గ్రామాలలో గంజాయి కంపు కొడుతుంది. సాయంత్రం అరు దాటితే రైలు కట్టలను కేంద్రంగా గంజాయి విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇటీవల కాలంలో పక్కా సమాచారంతో ఓ గంజాయి స్థావరంపై అధికారులు తనిఖీ చేయడానికి వెళ్లిన సమయంలో ముందస్తు సమాచారం అందడంతో విక్రయాలు దారులు జాగ్రత్త పడ్డారని ప్రచారం జరుగుతుంది.ఏది ఏమైనప్పటికీ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో గంజాయి విక్రయాలు జరగడం ద్వారా ఎందరో విద్యార్థుల భవిష్యత్తు గాలిలో కలిసిపోతుంది. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చి ఉద్యోగాలు చేయవలసిన విద్యార్థులు గంజాయి బారిన పడి చెడు వ్యసనాలకు తయారై తల్లిదండ్రులకు కన్నీరు మిగిలిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రజలు కోరుతున్నారు.



8 లో...

### గోపికృష్ణ కుటుంబానికి అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



8 లో...

### జన రంజక పాలన కలెక్టర్ రంజిత్‌బాషాకు అభినందన



3 లో...

### అధికారుల సహకారం మరువలేను: కలెక్టర్ దినేష్‌కుమార్

## మిఠాయి దుకాణాల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కల్తీ, అశుభ్రత వాతావరణం లో మిఠాయిలు తయారు చేస్తే దుకాణాలు సీజ్ చేసి యాజమాన్యాలపై కేసు నమోదు చేస్తామని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ దేవరాజ్ హెచ్చరించారు. బాపట్ల పట్టణం లోని రథం బజార్ సెంటర్ నందు మంగళవారం మధ్యాహ్నం మిఠాయి దుకాణాల్లో ఆహార పదార్థాల నాణ్యత పై వచ్చిన ఫిర్యాదు పై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు బృందం పలు మిఠాయి దుకాణాలపై పెద్ద ఎత్తున తనిఖీలు చేశారు. మిఠాయిల తయారీ, పరిశుభ్రత, తయారీకి వాడే వస్తువులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రథం బజార్ సెంటర్ నందు క్వాలిటీ స్వీట్స్ దుకాణం నందు తనిఖీ చేసి ఆహార పదార్థాల నమూనా సేకరించి స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపిస్తామన్నారు.

## వైయస్సార్సీపీ జిల్లా కార్యాలయ భవనానికి నోటీసులు

-అక్రమ నిర్మాణం పై వివరణ ఇవ్వాలన్న అధికారులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ నాయకులు చేపట్టిన అనధికారిక నిర్మాణాలపై వివిధ వర్గాల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బాపట్ల పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమ నిర్మాణాలను ఆపాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ పేరుపై నోటీసులు జారీ చేసింది. ఆయన అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ గోడకు నోటీసులు అంటించి రిజిస్టర్ పోస్ట్ ద్వారా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ పేరు మీద టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు పంపించారు. వారంలోగా దీనిపై సంజాయిషీ ఇవ్వాలని చెప్పారు. లేక పోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.

## ఎర్రజెండా రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిఐటియు బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 27 తేదీ గురువారం ఆ రక్తదాన శిబి రం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయం ముందు దీనికి సంబం ధించిన పోస్టర్లను సిఐటియు నాయకులు కే శరత్, లక్ష్మణ్ తదితరులు కలిసి విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు కార్మికుల హక్కుల కోసంతో పాటు సామాజికంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు బాపటలోని పాత పోస్ట్ ఆఫీస్ రోడ్డులో గల సిఐటియు కార్యాలయం నందు ఈ క్యాంపు జరుగుతుందని తెలిపారు.

# ఈ- కేవైసీ కోసం మహిళల ఇక్కట్లు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద మంగళవారం రద్దీ నెలకొంది. మండల పరిధిలోని గ్రామాల నుండి మహిళలు ఉదయం ఆరు గంటల నుంచి ఏజెన్సీ కార్యాలయం ఎదుట బరువులు తీరారు.బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టి పాలెం ఇండియన్ గ్యాస్ ఆఫీసు వద్ద బారులు తీరిన వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న దీపం పథకం వర్తించదని అపోహతో ఈకేవైసీ చేయిపించుకొనుటకు క్యూ కడుతున్నారు. ప్రజలు.ఈ సందర్భంగా సూర్య ప్రతినిధి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్. శ్రీ షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీ బాపట్ల ప్రొప్రైటర్ కనకరాజు ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ కంపెనీ ఆదేశాల మేరకు ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు సబ్సిడీ నమోదు చేయుటకు ఈ కేవైసీ ప్రక్రియ జనవరి నుండి పూర్తి చేస్తున్నామని ఇంకా ఎవరన్నా చేయించుకొని వారుంటే చేపించుకోవాలని ఈ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం పథకం కు ఎటువంటి సంబంధం లేదని ప్రజలు ఈ అపోహతో గ్యాస్ గూడెం వద్ద గుమ్మ గుడి పోటీ పడుతున్నారని 20 వేల కనెక్షన్లకుగాను ప్రస్తుతం సుమారు 8 కనెక్షన్ల కస్టమర్లకు ఈ కేవైసీ పూర్తి చేశామని ఇది నిరంతర ప్రక్రియని కంపెనీవారు నిలుపుదల ఆదేశాలు ఇచ్చేవరకు చేస్తూనే ఉంటామని. అలాగే ప్రతి ఒక్క వినియోగదారుడు 190 రూపాయల సురక్ష గ్యాస్ పైపుని 150 రూపాయలకే ఇస్తున్నామని తీసుకున్న వారి అకౌంట్లో నమోదు ఆన్లైన్ ద్వారా చేస్తున్నామని వారు మళ్ళీ ఐదు సంవత్సరాల వరకు పైపు కొనవలసిన అవసరం లేదని సదరు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బయట దుకాణాల్లో దొరికే పైపుల ద్వారా ప్రమాదం పొంచి ఉందని ఈ సురక్ష పైపు వల్ల ప్రమాదాలు తగ్గు మొహం పడ్డాయని తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి ప్రమాదాలు నివారించండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల రవాణా శాఖ అధికారి సురేష్ ఆదేశానుసారం బాపట్ల కర్లపాలెం రోడ్లో టీచర్స్ కాలనీ వద్ద మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ సంయుక్తంగా వాహన చోదకులను ఆపి వారి వద్ద సరి అయిన పత్రాలు లేకపోవడం వల్ల అపరాధ రుసుము విధించడం జరిగింది.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ మేము స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలను ఆపి వాహనాలను తనిఖీ చేసి ఆ వాహన చోధకులు వద్ద సరియైన పత్రాలు లేకపోవడం వల్ల అపరాధ రుసుము విధించడం జరిగిందని దయచేసి 18 సంవత్సరాలు నిండని మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలను నడుపుటకు ఇచ్చి ఇబ్బంది కొనుతెచ్చుకోవద్దని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని మీ వాహనాలలో సరిపడా పత్రాలు ఉంచుకోవాలని. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని విధిగా ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ కిషోర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## దేవస్థానం భూములు వేలం పాట



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యు న్న శ్రీగంగాపార్వతీ సమేత శ్రీవిరలేశ్వర స్వామి వారి దేవస్థానంకు చెందిన య 6.20 సెంట్లు మాగాణి భూమికి సంబంధించి మంగళవారం స్థానిక వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి జీవీఎల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో రైతులు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నార న్నారు. వీరిలో నలుగురు వ్యక్తులు ఆరు ఎకరాల 20 సెంట్లు భూమిని అధిక రేటుకు పాడి దక్కించుకున్నార న్నారు.దేవస్థానం వారి షరతుల ప్రకారం పాడిన పూర్తి మొత్తాన్ని చెల్లించిన పిదప అంగీకార పత్రాలను ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.మిగిలిన భూములకు మరో రోజు వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

## డయేరియా నియంత్రణపై అవగాహన సదస్సు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: డయేరియా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో స్టాఫ్ డయేరియా పై మండల స్థాయి ఇంటర్ సెక్టోరల్ కోఆర్డినేషన్ సమావేశం ఎంపీడీవో జె.బి.వి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షురాలు లలిత కుమారి పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రమైన మంచినీటిని ప్రతి గ్రామంలో సరఫరా చేయాలని,15 రోజులకు ఒక మారయినా ఓవర్ హెడ్ ట్యాంకులను క్లీన్ చేయాలని, క్లోరినేషన్ చేసి,శుద్ధి చేయాలని సూచించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ స్టాప్ డయేరియా పైన కలెక్టర్ ఆదేశానుసారం వివిధ డిపార్ట్మెంట్లు కోఆపరేషన్ మరి యు కోఆర్డినేషన్ కలిసి పని చేయాలని తెలియ జేశారు.స్టాప్ డయేరియా కార్యక్రమం జులై ఒకటవ తేదీ నుండి ఆగస్టు 31 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయ ని,దాని లో భాగంగా ముందస్తు గా అన్ని డిపార్ట్మెంట్లు తీసుకోవాల్సిన చర్యల పైన ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 సంవత్స రాల పిల్లలకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పిల్లలను గుర్తించి డయేరియా ఉన్న యెడల ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ టాబ్లెట్లు 14 రోజుల వరకు సరిపడినవి అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.అలాగే పరిసరాల పరిశుభ్రత,వాటర్ లీకేజీ లు, క్లోరినేషన్,హ్యాండ్ వాష్,శానిటేషన్, వాటర్ టెస్టింగ్ మొదలగు వాటిపైన వివిధ డిపార్ట్మెంట్ ల వారు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజ ర్లు, ఎమ్మెల్ హెచ్ పీ లు,ఏఎన్ఎం లు,ఈ ఓ పి ఆర్ డి ఊహా రాణి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కృష్ణ, పి ఆర్ ఏ ఈ రామ చంద్రరావు, రామ సేతు,సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

## మాతృ మరణాలు నివారించాలి: డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మాతృ మరణాలు సంభవించకుండా చూసుకోవాలని గర్భవతులలో ప్రమాద సంకేతాలను ఉన్న గర్భవతులను గుర్తించి వారికి తక్షణమే ఆరోగ్య సేవలు అందించాలని డాక్టర్ ఎస్ విజయమ్మ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.మాతృ మరణాలు సంభవించకుండా బాపట్ల జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని తల్లి బిడ్డలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలని, గర్భవతి వివరాలు నమోదు చేసిన దగ్గర నుంచి సుఖప్రాసవము జరిగి ఇంటికి చేరేవరకు మంచి సేవలు అందించాలని గర్భవతి లో రక్తహీనుత లోపాలను త్వరగా గుర్తించి వాటిని త్వరితగతిన నివారించే విధంగా చర్యలు చేపట్టాలని. బాపట్ల జిల్లాలో మూడు మాతృ మరణాల సమీక్షా సమావేశం జరిగి ఉన్నది ఈ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ప్రతి గర్భవతికి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని సేవలందించాలని ఆదేశించినట్టు తెలిపారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ.ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి వెంకటేశ్వర్లు, డి పి ఎం ఓ రోహిణి రత్నశ్రీ డి సి హెచ్ ఎస్ శేషు కుమార్, ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## రైతులకు ముందస్తుగా సబ్సిడీపై విత్తనాలను సరఫరా చేయాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని నాగార్జునసాగర్ ఆయకట్టులో గత సంవత్సరం వర్షాలు తగినంతగా కురవకపోవడం వల్ల సాగర్ నీరు సాగు నీరుగా సరఫరా కాకపోవడంతో మగాడి భూములన్నీ మెట్ట భూములు గా మారి పోయాయి. దీంతో రైతులు ముఖ్యంగా పండించే వరి సాగు చేయక పోవడం వల్ల నాన్న ఇబ్బంది పడ్డారు. విద్యుత్ మోటార్ల సాయంతో బోరు బావుల కింద మిరప సాగు చేయగా కొంతమందికి మాత్రమే మిరప సాగు ఉపయోగపడింది మరికొందరికి సరైన దిగుబడి లేక రైతులు నష్టపో యారు. ఈ విషయం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఈ ప్రాంత నాయకులకు తెలిసినప్పటికీ రైతులకు మేలు చేకూర్చే విధంగా ప్రభుత్వం ద్వారా రైతులకు అవసరమైన విత్తనా లను క్రిమిసంహారక మందులు సబ్సిడీపై అందించాలని రైతులు కోరుతున్నారు.



## భద్రతా సిబ్బందికి టిజెఆర్ ఘన సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు టిజెఆర్ సుధాకర్ బాబు తన దగ్గర పనిచేసిన భద్రతా సిబ్బంది పాలపర్తి రాజారావు, సురేష్‌లను మంగళవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. గత ఐదు సంవత్సరాలుగా టిజెఆర్ సుధాకర్ బాబుకు భద్రత కల్పించి వారి విధుల నుండి వైదొలుగుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు వారికి శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు.



## జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.25వేలు ఆర్థిక సహాయం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు, తల్లిదండ్రులు రూ.25 వేలు అందజేశారని ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నలీం బాషా మంగళవారం తెలిపారు. వారు ఇచ్చిన నగదుతో తరగతి గదుల అల్మారాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులకు ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.



## టెంట్ హౌస్ రాష్ట్ర అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా 'గార్లపాటి'

అద్దంకి, మేజర్ న్యూస్: టెంట్ హౌస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎంపిక విజయవాడ లోని ఆషా ఫంక్షన్ హాల్ నందు మంగళవారం జరిగింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన టెంట్ హౌస్ నిర్వాహకులంతా ఒకతాటిపై నిలిచారు. తమ సమస్య సాధన కోసం నూతన కార్యవర్గాన్నిఎంపిక చేసుకున్నారు. అధ్యక్షులుగా విజయవాడకు చెందిన భాషా, ఉపాధ్యక్షులుగా వైజాగ్ కు చెందిన సీహెచ్ సుబ్బారావు, కార్యదర్శిగా నెల్లూరుకు చెందిన శాంతి హయరర్స్ వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా అద్దంకి కి చెందిన భాస్కర్ సప్లయర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు ను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం త్వరలో జరుగుతుందని గార్లపాటి శ్రీనివాసరావు తెలిపారు.

## తూర్పు గంగవరంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎస్.వీర బ్రహ్మం తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న కొత్త లైన్ పనులు కోసం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.






# అధికారుల సహకారం మరువలేను

### సమన్వయంతో జిల్లాలో అభివృద్ధి దిశగా అడుగులు

### బదిలీపై వెళ్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని అధికారుల సహకారం, సమన్వయంతో ప్రకాశం జిల్లాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లగలిగానని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. బదిలీపై వెళ్తున్న ఆయనకు జిల్లా అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విధిలో నిర్వహణలో కలెక్టరుతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు కలిగిన ప్రకాశం జిల్లాలో పని చేసే అవకాశం తనకు దక్కిందని, జిల్లాను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో తన వంతు ప్రయత్నం చేసానని చెప్పారు. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని అన్నారు. పేదలకు, బాధితులకు న్యాయం చేస్తూ ప్రభుత్వపరంగా వారికి అండగా నిలవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ కర్తవ్యంగా ఉంటుందన్నారు. అదేవిధంగా తాను కూడా చేశానని, ఈ విషయంలో తనకు సహకరించిన ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో పోలీసు, జిల్లా రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయం వలనే సాధ్యపడిందని, ఇందులో కలెక్టర్ పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. అనంతరం కలెక్టర్ గారిని జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ భార్య, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఏ.ఎస్.పీ. కె.నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో ఆర్.శ్రీలత, వివిధ శాఖల జిల్లా, డివిజన్ అధికారులు, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నాయకులు కృష్ణ మోహన్, ఎన్జీవోల అసోసియేషన్ నాయకులు శరత్, ఏపీ జిఈఎఫ్ నాయకుడు చిట్టిబాబు, వీఆర్వోల అసోసియేషన్ నాయకులు ఆదిరెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ రామ్‌గోపాల్ రెడ్డి, దళిత సంఘం నాయకులు బిళ్లా చెన్నయ్య, తదితరులు ప్రసంగించి కలెక్టర్ సేవలను కొనియాడారు.

## ఎమ్మెల్యే విజయానికి మొక్కు తీర్చుకున్నాం



చీరాల, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడుగా ఎంఎం కొండయ్య విజయం సాధించగా మొక్కు కున్న మేరకు కూటమి కార్యకర్తలు కేదార్‌నాథ్‌లోని ఈశ్వరుని దర్శించు కున్నామన్నారు. కేదార్‌నాథ్‌లో పరమేశ్వరున్ని దర్శించుకున్న అనంతరం ఆలయం బయట టిడిపి జెండాతో ఫోటో దిగిన కార్యకర్తలు మంగళవారం పత్రికా ప్రకటన వెల్లడించారు. ప్రత్యర్థులను చిత్తుచేసి అధిక మెజార్టీతో గెలుపొందిన ఎంఎం కొండయ్య విజయానికి ఆనందం వ్యక్తం చేస్తూ అనుకున్న మొక్కు ప్రకారం పరమేశ్వరుని దర్శించు కున్నామని కార్యకర్తలు పేర్కొన్నారు. మెక్కు తీర్చుకున్న వారిలో గవినివారి పాలెం గ్రామానికి చెందిన గవిని అయ్యప్ప, చుక్క సాంబశివరావు, నక్కల మురళీ, గోపీ ఉన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలం సమస్యలు త్రాగునీరు ఇళ్ల స్థలాలు సాగు భూమి స్మశాన సమస్యలు అదనపు వైద్యశాల మండలంలో ఇంటర్మీడియట్ కళాశాల హాస్టల్లో చెరువుల అభివృద్ధి లెమన్ ప్రాసెసింగ్ సెంటర్ ఉపాధి కూలీల పరిష్కరించాలని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి మండల సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. మండల అభివృద్ధికి దూరంగానూ నిరంతరం కరువుకు దగ్గరగానూ సమస్యల వలయంలో విలయతాండం చేస్తుందని మండలంలో చిరకాలంగా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కోరారు. సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## క్షణికావేశంలో జీవితాలు నాశనం చేసుకోవద్దు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: క్షణికావేశాలకు లోనై తమ జీవితాలను నాశనం చేసు కోవద్దని ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు సూచించారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన సీఐ శేషగిరిరావు ఈ నెల 23వ తేదిన స్థానిక గడియార స్థంభం సెంటర్ సమీపంలో చోటుచేసుకున్న హత్య గురించిన వివరాలు వెల్లడించారు. కర్రీస్ పాయింట్ నడుపుకుంటున్న కంచర్ల సంతోష్ పై ఉమామహేశ్వరరావు, జోగి యూసఫ్ అలియాస్ చిన్నలు దాడి చేసి హత్య చేశారని గుర్తు చేశారు. తాగునీటి ప్లాంట్ వద్ద చోటుచేసుకున్న వివాదంతో క్షణికావేశానికి గురైన యూసఫ్ తన పండ్లు దుకాణంలో పనిచేస్తున్న ఉమామహేశ్వరరావుతో కలిసి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందగా ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నింధితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. క్షణికావాలకు లోనై తమ జీవితాలను యువత నాశనం చేసుకోవద్దని ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు యువకు సూచించారు.

## వీఆర్వో, వీఆర్ఏలకు శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వేటపాలెం రెవెన్యూ అధికారి కార్యాలయం నందు కౌలు రైతులకు సాగు ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి విఆర్ఓ ఏఇవో, విఎఎలకు, విహెచ్ఎలకి శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా మండల రెవెన్యూ అధికారి పి.కృష్ణకాంత్ మాట్లాడుతూ, సాగు చేసే ప్రతి కౌలు రైతుకి సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని వీరికిసూచించారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే లాభాలను, పంట ప్రభుత్వంకి అమ్ముకోవడానికి గాని, పంట నష్టపోయినప్పుడు రావలసిన లాభాలను కౌలు రైతులు పొందుతారని కౌలుకు చేసే ప్రతి ఒక్క రైతు ఈ సాగు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు. ఈ సాగు పత్రం పొందాలంటే ఓనర్ నుంచి పొలం పాస్ బుక్ జిరాక్స్ కవులకు చేసేవారి ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని వారి సచివాలయంలో ఉన్న వీఆర్వోలకు ఇచ్చి సాగు ధృవీకరణ పత్రం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ కౌలుకు సాగు చేసే ప్రతి రైతుకు సాగు ధృవీకరణ పత్రం అందేలాగా చూడాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. అంతేకాకుండా మండలంలోని ప్రతి ఒక్క కౌల రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సాగు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు.

# శ్రమించే తత్వం, ముందుచూపు లక్షణాల కలెక్టర్ పి రంజిత్ భాష

## చామకూరి శ్రీధర్

బాపట్ల, మేజర్‌న్యూస్: అధికారుల సహకారంతోనే 16 నెలలపాటు జిల్లా అభివృద్ధికి మంచిగా పనిచేసే అవకాశం లభించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆత్మీయ వీడ్కోల సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశం మందిరంలో జరిగింది. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు కలిసి దుశాలువలు కప్పి పుష్ప మాలలతో ఘనంగా సన్మానించారు. బహుమతులు, జ్ఞాపికలు, పుష్పకిరీటంతో ఆయనను సత్కరించారు. అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతమంది పేదలకు సహాయం చేశామనే అంశమే ఉద్యోగంలో సంతృప్తినిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎవరికి హాని చేయవద్దు, ఎవరిని ఇబ్బంది పెట్టరాదని అధికారులకు ఆయన సూచించారు. మీరు పని చేసే ప్రాంతంలో ప్రతి అంశాన్ని అవగాహన చేసుకుంటే మీ విధులు సులభతరం అవుతుందన్నారు. అదే సమయంలో అక్రమాలు పూర్తిగా అరికట్టగలమన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఇద్దరూ సోదర భావంతోనే అన్నింటిలోనూ నాకు సహకరించారని అభినందించారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు జిల్లాకు ఒక వనరుగా నిలిచారని కితాబిచ్చారు. అందువలనే బాపట్లలో సాధారణ ఎన్నికలు సమర్థంగా నిర్వహించామన్నారు. బాపట్ల జిల్లాలోని అధికారులంతా కుటుంబ సభ్యులుగానే మెలగడం, పనిచేసిన తీరు మరువలేనిదని చెప్పారు. మీ పరిధిలో ఉన్న పేద ప్రజలకు ఖచ్చితంగా సేవ చేయాలనే తాత్ప ర్యం కలిగి ఉండాలన్నారు. 2008లో కడప జిల్లాలో ఆర్డీవో గా పని చేసినప్పటి నుంచి సాధించిన విజయా లను ఆయన వివరించారు. సిసిఎల్ఏ లో పిడిసీఎంఆర్ గా పని చేసినప్పటి నుంచి ఈ క్రాప్ విధానం ప్రవేశ పెట్టడం, ల్యాండ్ రికార్డ్స్ ను మీ భూమి పోర్టల్ ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. భూమిని జియోట్యాగ్ చేసే సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టామని, అప్పట్లో మన దేశంలోనే మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా పనిచేశానని తన అనుభవాలను పంచుకున్నారు. క్లిష్టమైన పరిస్థితిలో నూ ఎన్నికలు సమర్ధంగా నిర్వహించిన మంచి అధికారి, నాయకుడిగా జిల్లా కలెక్టర్ నిలిచారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. చిన్న సమస్యలు, ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికలు జయప్రదంగా నిర్వహించారన్నారు. ముందుగా ఎదురయ్యే సంఘటనలు, పరిస్థితుల వలన సమస్యలు ఉత్పన్నం గాకుండా సూక్ష్మ ప్రణా ళికతో పనిచేశారని వివరించారు. నియమ నిబంధనలను జిల్లా కలెక్టర్ పక్కాగా అమలు చేయడం, ప్రతి అంశంపై అవగాహన, పట్టు ఉండడంతోనే ఎన్నికలు సజావుగా సాగాయన్నారు. బాపట్లలో మంచి పేరు సంపాదించారని, అలాగే కర్నూలు జిల్లాలోనూ మంచి పేరు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శ్రమించే తత్వం, ముందు చూపు, సూక్ష్మ ప్రణాళికతో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సమర్థంగా పనిచేశారని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. పరిపాలన వ్యవస్థకు మార్గ నిర్దేశం చేయడం, వ్యవస్థతో చక్కగా పనిచేయించడం వంటి నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తిగా నిలిచారన్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లారని ప్రశంసించారు. అన్ని అంశాలు, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉండడంతో అన్ని రంగాలలో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 5వ స్థానంలో నిలిచిందని వివరించారు. గడిచిన మూడేళ్లు జిల్లా కలెక్టర్ తో పని చేసిన అనుభవాలను ఆయన పంచుకున్నారు. ముఖ్యంగా మానవ వనరులు సద్వినియోగం చేసుకోవడం, అధికారులు, ఉద్యోగులకు బాధ్యతలు కేటాయించే అంశం మేనేజ్మెంట్ చేయడం అభినందనీయమన్నారు. మంచి విలువలతో పనిచేశా రని, ఎన్నికల లోనూ ఇతర జిల్లాలకంటే బాపట్ల ఉత్తమ జిల్లాగా నిలిచేలా సేవలందించారన్నారు.బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ వీడ్కోల సన్మాన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## గౌడ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: గౌడ (గమల్ల ఈడిగ శెట్టిబలిజ యాత శ్రీశయన) కులానికి చెందిన విద్యార్థులకు పదో తరగతిలో 2023-24 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీలో 500 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులకు ప్రకాశం జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 30-06- 2024 అనగా ఆదివారం బాలాజీ రావుపేటలోని లావు బాలగంగాధరరావు భవనములో గాంధీ పార్క్ వద్ద ప్రతిభ అవార్డులు కార్యక్రమాన్ని నిర్వహించబడును కావున ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పదవ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు మార్కుల మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్ను 28-6-2024 లోపు దిగువ తెలిపిన నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపి పేరు నమోదు చేసుకోవలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాత వెంకటేశ్వర్లు ఫోన్ నెంబర్ 9948160110 అసోసియేట్ ప్రెసిడెంటు కీర్తి వెంకట గురవయ్య ఫోన్ నెంబర్ 6281658858 ఈ కార్యక్రమానికి విద్యార్థులు జిల్లా గౌడ కమిటీ సభ్యులు గౌడ ప్రతినిధులు బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు

## టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్‌ను కలిసిన ఆర్యవైశ్య నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: టిజి లక్ష్మి వెంకటేష్ వాసవి వైశ్య హాస్టల్ నూతన ప్రారంభోత్సవ సందర్భంగా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్‌ను గిద్దలూరు ఆర్యవైశ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఆర్యవైశ్య నాయకులు పాల్గొనడానికి ముఖ్య ఉద్దేశం ఎటువంటి పార్టీల మీటింగ్ సంబంధించినది కాదు. ఇది ఆర్యవైశ్య సామజిక వర్గానికి చెందిన కార్యక్రమంలో మాత్రమే గిద్దలూరు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద ఆర్యవైశ్య విద్యార్థుల కు ప్రత్యేక హాస్టల్‌ను ప్రారంభించి వారి ఉన్నత విద్యాభ్యాసం కొరకు తమ వంతు సహకారం అందిస్తున్న మంత్రి టీజి వెంకటేష్ తనయుడు టీజీ భరత్‌కు అభినందనలు తెలియచేశారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన దళిత నాయకులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్‌ను దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం ఆయన చాంబర్లో కలిశారు. అనేక కారణాల వల్ల కొర్రీలు పడుతున్న ఎస్సీ ఉద్యోగుల, ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ ఫైళ్ళను క్లియర్ చేయాల్సిందిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కలెక్టర్‌ను కోరారు. కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తూ మరణించిన ఎస్సీ ఉద్యోగి నావూరి రామకృష్ణ అన్నకు ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ లేవని జేసీ కొర్రీ వేశారని, ఉద్యోగం మంజూరులో పెళ్లయిన కుమార్తెకు ఉన్న హక్కు, పెళ్లయిన కుమారుడికి లేదని చెప్తున్నారని నాగేంద్ర కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నరాచి రెస్టారెంట్ వద్ద ఎస్సీ యువకుడు మొలతోటి వెంకటరావు హత్య జరిగి ఏడాది అయినా రిలీఫ్ ఇవ్వలేదని నాగేంద్ర కలెక్టర్‌కు తెలిపారు. డిప్యూటేషన్ పై వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఎస్సీ కార్పరేషన్ ఉద్యోగి కొమ్ము గోపాల రావును మాతృశాఖకు పంపాలని నాగేంద్ర, కొమ్ము సుజన్ మాదిగలు కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ నావూరి రామకృష్ణ కారుణ్య నియామకం పట్ల, కొమ్ము గోపాలరావును మాతృశాఖకు పంపేం దుకు, మొలతోటి వెంకటరావు కుటుంబ సభ్యులకు రిలీఫ్ ఇచ్చేందుకు అంగీ కరిం చి, ఫైలు పెట్టాలని డీఆర్ఓ రామిసెట్టి శ్రీలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్‌లను ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో దళిత నాయ కులు కాకుమాను రవి, ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగి కొమ్ము గోపాలరావు తదితరులు ఉన్నారు.

# వైస్ ఎంపీపీ-2 సుజాత ఇంట్లో దొంగతనం





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగిళ్ళ ముడుపు ఎస్సీ పాలెంలో తాళం వేసి ఉన్న తర్లు పాడు మండలం వైస్ ఎంపీపీ కందుల సుజాత ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మండలంలో ని నాగేండ్ల ముడుపు గ్రామం ఎస్సీ కాలనీకి చెం దిన, తర్లుపాడు మండల వైస్ ఎంపీపీ కందుల సుజాత భర్త ఎలీషా సోదరుడు కర్ణాటక రాష్ట్రంలోని బెలగాం ప్రాంతంలో స్థిరపడ్డాడు. ఈ మధ్యకాలం లో ఆయన మృతి చెందడంతో ఇంటికి తాళం వేసి వైస్ ఎంపీపీ, ఆమె భర్త కుటుంబీకులతో కలిసి బెలగాం వెళ్లారు. స్వగ్రామానికి బెలగాం ప్రాంతం దూరంగా ఉండటంతో అక్కడే ఉండి పెద్దకర్మ కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి రావాలని అనుకున్నారు. రోజులు గడిచిన వారు గ్రామానికి రాకపోవడంతో, ఇదే అదునుగా భావించిన దొంగలు వైస్ ఎంపీపీ

### బంగారు ఆభరణాలు, నగదు చోరీ

ఇంటిపై కన్నేశారు.ఈ క్రమం లో సోమవారం రాత్రి దొంగతనానికి పాల్పడినట్లు వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు తెలిపారు వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి స్వగ్రామానికి చేరుకునే క్రమంలో ఆమె పుట్టినిల్లు అయిన బేస్తవారిపేట మండలంలోని సలకలవీడు గ్రామానికి చేరుకున్నారు. మంగళవారం ఉదయం లగేజీ తీసుకొని నాగేండ్ల ముడుపు గ్రామానికి చేరు కున్న సుజాత తమ్ముడు అబ్రహం ఇంటి తాళాలు తెరిచి ఉండడం గమనించి, లోపలికి వెళ్లి చూడగా బీరువాలు పగలగొట్టి ఉండడంతో, దొంగతనం జరిగినట్లు గుర్తించి వైస్ ఎంపీపీ కి విషయాన్నీ తెలి యజేశారు. వెంటనే సలకలవీడు నుండి గ్రామానికి చేరుకున్న వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు తర్లు పాడు ఎస్ఐ వేముల సుధాకర్‌కి సమాచారం అంది ంచారు. సమాచారం అందుకున్న ఎస్ఐ క్లూస్ టీంతో సహా అక్కడికి చేరుకొని వేలిముద్ర నమూ నాలు తీసుకొని, దొం గతనం జరిగిన తీరును పరిశీ లించారు. వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులను, గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ భర్త ఎలీషా వివరాలు తెలిపారు 72,500 నగదు,3 జతల బుట్ట ల కమ్మలు, రెండు జతల కమ్మలు, రెండు బ్రాస్లె ట్లు, 12 ఉంగరాలు మొత్తం ఎనిమిది తులాల బంగారం దొంగిలించి నట్లు, వీటి విలువ సుమారు రూ.6లక్షలు ఉంటు ందని ఎస్సై వేముల సుధాకర్‌కు తెలిపారు. ఈ మేరకు వైస్ ఎంపీపీ భర్త ఎలీషా ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేముల సుధాకర్ తెలిపారు.



## దర్శి నాయకులకు యంపి మాగుంట తేనీటి విందు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి నాయకులకు ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి విందు ఇచ్చారు. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో ఐదో సారి యంపిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ కార్యక్రమంకు నియోజకవర్గం టిడిపి నేతలు వెళ్లారు. టిడిపి నాయకులకి ఢిల్లీలోని మాగుంట ఇంటిలో టిడిపి నేతలకు విందు ఇచ్చారు. కార్యక్రమానికి ముందుగా టిడిపి నాయకులు ఎంపి మాగుంటను టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు. దర్శి నగర పంచాయతీ రెండో వార్డు కౌన్సిలర్ వి.సి.రెడ్డి, పనిధపు వెంకట రావు ఆర్య వైశ్య సంఘం నాయకులు బొగ్గారపు సుబ్బారావు, అచ్యుత్ ప్రకాష్, నియోజకవర్గం టిడిపి తెలుగు యువత నాయకులు గుర్రం బాల కృష్ణ, గొల్లపూడి వేణు బాబు, పాపిరెడ్డి పాలెం టిడిపి నాయకులు యల్లమంద రెడ్డి మాగుంట సన్మానించారు.



## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ టివి రంగారావులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పురపాలక సంఘంలో ఎమ్మెల్యే మాజీ అఫీషియో సభ్యునిగా ఉన్నందున నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని ప్రమాణ స్వీకారోత్సవమునకు ఆహ్వానించారు. ప్రమాణ స్వీకారానికి ఈనెల 27న పురపాలక సంఘ కార్యాలయానికి వస్తానని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

## అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన సీఐ సోమయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమస్యగా వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా సమస్యలు పరిష్కరిస్తున్న సీఐ సోమయ్య సుమారు 5 నెలల తీరులోనే మండల సీఐ సోమయ్య ప్రజల సమస్యలను తీరుస్తున్నాడు. సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చు కున్నాడు గిద్దలూరు మండల ప్రజలు సీఐ సోమయ్య తీరుపై అభినందన వర్షం కురిపించారు. సీఐ సోమయ్య విధుల పట్ల కృతజ్ఞతలు తెలియచేశారు. ఇలాంటి సీఐ సోమయ్య మాకు అధికారిగా రావడం ఎంతో అదృష్టం అని పట్టణంలోని ప్రజలు, పోలీసులు అనుకొనుచున్నారు.

## విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



అద్దంకి, మేజర్ న్యూస్: పేద ప్రజలు నివాసముండే టిడ్కో గృహాల సముదాయం వద్ద విద్యుత్తు సదుపాయం కల్పించేందుకు సబ్ స్టేషన్ నిర్మాణానికి మంగళవారం స్థల పరిశీలన చేశారు. విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు, అద్దంకి పురపాలక కమిషనర్ ఎం సత్యనారాయణ, రెవిన్యూ అధికారులు, పట్టణప్రముఖులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర విద్యుత్తుశాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలకు అనుగుణంగా అద్దంకి పట్టణ పరిధిలో నిర్మించిన 936 టిడ్కో ఇళ్లకు మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా విద్యుద్దీకరణ పనులు చేపట్టనున్నారు. దీనికి గాను ప్రత్యేకంగా విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది.సుమారు 60 సెంట్ల భూమి ఈ నిర్మాణానికి అవసరంగా నిర్ణయించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గృహాలకు ఉత్తరం దిక్కులో సదరు భూమిని కేటాయించేందుకు రెవిన్యూ అధికారులు అంగీకారం తెలిపారు. టిడ్కో అధికారుల నుంచి వినతిపత్రం స్వీకరించిన అనంతరం సదరు భూమి కేటాయించేందుకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆర్ఐ శంకర్ తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్తు డీఈ టి. సత్యనారాయణ,ఏఈలు బాలకోటేశ్వరరావు, మైలా శ్రీనివాసరావు లైన్మెన్లు ఏడుకొండలు, సురేష్,పట్టణ ప్రముఖులు చిన్ని శ్రీనివాసరావు, వడ్డవల్లి పూర్ణ చంద్రరావు,కాకాని అశోక్,కోనేటి అనిల్,గుంటూరు మాధవరావు, పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.





## పార్కు నిర్మాణాలు తొలగింపుపై అధికారుల పరిశీలన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు సమీపంలోని తంబళ్లకుంట వాగు ప్రాంగణంలో గల జగనన్న ఇళ్ల నిర్మాణాల కాలనీ ముందు వైపున ఉన్న వాగు పోరంబోకు భూమి ఆక్రమణలు అక్రమ పార్కు నిర్మాణాలు తొలగింపుపై మంగళవారం సాయంత్రం రెవెన్యూ మండల పరిషత్ పోలీస్ శాఖ అధికారులు వాటిని పరిశీలించారు. 220/1 సర్వే నంబర్‌లోని వాగు పోరంబోకు చెందిన 2.96 ఎకరాల భూమి కలదని సంతనూతలపాడు తహసిల్దార్ ఎస్‌కే మీరావలి తెలిపారు. ఈ వాగు పోరంబోకు భూమి నందు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా పార్కును నిర్మించి 2 అప్రోచ్ రోడ్లు నిర్మాణాలు చేపట్టినట్టు తహసిల్దార్ మీరావలి పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక ఇంటి నిర్మాణానికి బేస్ మట్టం వేశారన్నారు. దీనిపై స్థానికులు కొందరు వీటి తొలగింపుపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తర్వులు మేరకు వాగు పోరంబోకు భూమి పొజిషన్ పై పరిశీలించమన్నారు. వాగు పోరంబోకు భూమికి సమగ్ర సర్వే చేయాలని సచివాలయం సర్వేయర్ సాయి కిరణ్‌ను తహసిల్దార్ మీరావలి ఆదేశించారు. వాగు పునరుద్ధరణ అంచనాలు వెయ్యాలని ఎంపీడీవో ఎం.శ్రీహరి పంచాయతి రాజ్ ఏఈ రవిబాబుకు సూచనలు ఇచ్చారు. దీనిపై వాగు పోరంబోకు ఆక్రమణలపై టిడిపి నాయకులు కుంచాల జోగిరాజు తదితరులు చర్యలు నిమిత్తం హైకోర్టును ఆశ్రయించారు. వాగు పోరంబోకు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తాహసిల్దార్ మీరావాలికి ఆదేశాలు జారీ చేశారు. వాగు పోరంబోకు భూమిని పక్కాగా పూర్తిగా సర్వే చేసి ఆక్రమణలను తొలగించనున్నట్టు తాహా సిల్దార్ మీరావాలి వెల్లడించారు. వాగు పోరంబోకు భూమి పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శ్రీహరి, పిఆర్ ఏఈ పి.రవిబాబు, విఆర్ఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, మాజీ జెడ్పిటిసి, టిడిపి నాయకులు తన్నీరు శ్రీనివాసరావు, పలువురు ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.



## డయేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం డయేరియా నివారణ, కార్యాచరణ ప్రణాళిక, తీసుకోవలసిన చర్యలపై పంచాయతి కార్యదర్శిలు, ఇంజినీరింగ్ సహాయకులు, ఎం.ఎన్.ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి ఓఇచ్ ఎస్ఆర్‌లు కడిగించాలని, ఓహెచ్ఎస్ఆర్ బోర్డు మీద ఏఏ తేదీలలో కడిగింది ప్రజలకు తెలిసే విధంగా రాయించాలని ఎంపీడీవో యం.శ్రీహరి తెలియచేశారు. ప్రతి సారి ఓహెచ్ఎస్సార్‌ల నుండి నీటిని వదిలేటప్పుడు నీటిని క్లోరినేషన్ చేసిన 45 నిమిషాల తరువాత విడుదల చేయాలని సూచించారు. పైప్ లైన్ లీకేజీల, మరమత్తులు, వెంటనే చేపట్టాలని, వాల్వ్ ఛాంబర్ లలోలేకులు లేకుండా నీరు నిల్వ ఉండ కుండా చూడాలని కోరారు. సైడ్ డ్రయిన్ ప్రక్కన కానీ క్రింద కానీ త్రాగునీరు పైప్ లైన్ వున్నట్లయితే త్రాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు మరమ్మతులు ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా కార్యదర్శుల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు ప్రజలకు సురక్షిత త్రాగునీరు సరఫరా చేసేందుకు నిరంతరం వ్యక్తి గత పర్యవేక్షణ జరగాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి పీఆర్ ఆర్‌బి రాధిక, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన ఆశా వర్కర్లు

హనుమంతుడుపాడు, మేజర్‌న్యూస్: మండలం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గౌరవప్రదంగా కలిసి సేవకు ప్రతిరూపమైనటువంటి మదర్ తెరిసా చిత్రపటాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో తప్పిస్తున్నటువంటి ఉగ్ర నరసింహ రెడ్డి థెరీసా సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకున్నారని చెప్పవచ్చని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని రకాల సేవలను సహాయ సహకారాలను అందిస్తూ ప్రజల హృదయాలను గెలుసుకున్నారని వీరు అభినందనలు తెలిపారు ఆశా కార్యకర్తల సమస్యలపై వీరి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సమస్యలు పరిష్కరించాలని వేతన సమస్యలను పని సమస్యలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళలు నాకోసం వచ్చి గంటలు తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేదని అవసరమైతే ఉదయం 10 గంటల లోపు నన్ను ఇంటి దగ్గర కలిసి వారి సమస్యలు చెప్పుకోవచ్చని నా శక్తి మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పుస్తెల లక్ష్మీదేవి, ఎం.చాముండేశ్వరి, జల్ది లక్ష్మీదేవి, బాల చెన్నమ్మ, ఎలిజిబెత్ రాణి, మంగమ్మ, కమలమ్మ, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: లక్ష్మీ కోటయ్య మెమోరియల్ సొసైటీ ద్వారా ఎయిడ్స్‌తో బాధపడుతున్న వారికి ప్రతినెలా పౌష్టికాహారాన్ని అందజేసి వారికి అండగా నిలుస్తున్నామని సొసైటీ గౌరవ అధ్యక్షులు డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ఒంగోలు పాత మార్కెట్ సూర్యా టవర్స్ వద్ద ఉన్న లక్ష్మీ కోటయ్య మెమోరియల్ సొసైటీ కార్యాలయంలో 10 మంది బాధితులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ కోటయ్య మెమోరియల్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా హెచ్ఐవి మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతినెల పౌష్టికాహారం అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.వై రావు, ఒంగోలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్, సొసైటీ గౌరవ అధ్యక్షులు డి. ప్రేమ్ కుమార్, సెక్రెటరీ సి.హెచ్.వి. రాఘవ, సభ్యులు నాగరాజు, పైనం ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఒమ్మెవరం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద చైతన్య కార్డియాక్ సెంటర్, స్మార్ట్ విజన్ ఐ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తుల సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరానికి ఆయా వైద్యశాల వైద్యులు ఎన్ శివకృష్ణ చైతన్య కార్డియాక్ సెంటర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రుగ్మతలు ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా మందులను చేశారు. అదేవిధంగా సర్జరీలు అవసరమైన వారికి వైద్యశాలకు రిఫర్ చేశారు ఆరోగ్యశ్రీ సౌజన్యంతో వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తానని కార్యక్రమంలో గ్రామస్తులు ఆయా వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

- ప్రమాదంలో వ్యక్తి మృతి





మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేల్లంపల్లి హైవేపై మంగళవారం వేకువజామున చోటు చేసుకుంది. మద్దిపాడు ఎస్ఐ వివరాల ప్రకారం లింగసముద్రం మండలం పెద్ద పావని గ్రామానికి చెందిన ఎస్.కె కాజా రహమతుల్లా బొలెరో వాహనంలో మిరపకాయ బస్తాలను లింగసముద్రం నుండి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్తున్న క్రమంలో వేల్లంపల్లి ఫ్లై ఓవర్ వద్దకు వచ్చేసరికి బొలెరో ఆటో ముందు టైరు పంచర్ అయ్యి కుడి పక్కన టైరు మార్చుకునే క్రమంలో వెనకనుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం బొలెరో ఆటోను ఢీకొట్టడంతో డ్రైవర్ ఎస్‌కె కాజా రహమతుల్లా అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# స్వతంత్ర శక్తిగా బలపడేందుకు సీపీఎం కృషి




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వతంత్ర బలంతో సిపిఎం అభివృద్ధి చెందాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలు - ప్రజలిచ్చిన తీర్పు మీద మంగళవారం సుందరయ్య భవన్‌లో జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారానే తమను తిరిగి అధికారంలోకి తెస్తారని వైసీపీ ఆశించిందని, ఆ పథకాల కంటే ప్రజల మీద వేసిన భారాలు, కేంద్ర ప్రభుత్వం వేసిన భారాలు కలిసి వైసీపీ ప్రభుత్వ పరాజయానికి దారి తీశాయని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి అడ్డగోలుగా కేంద్రానికి అండగా నిలబడటం, ప్రజా వ్యతిరేక చట్టాలకు ఆమోదం తెలపటం కూడా వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజలు వ్యతిరేకత చూపారని అన్నారు. ఉద్యోగ వర్గాలను, నిరుద్యోగులను ప్రభుత్వం విస్మరించిందని, అమరావతిలో రాజధాని కాదని, మూడు రాజధానులం టూ ఊదరగొట్టిన ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రజలు తిరస్కరించారని అన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలు, ప్రాజెక్టుల నిర్మాణం గాలి కొదిలొందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వైసీపీని ఓడించాలనే ప్రజా వ్యతిరేకత టిడిపికి దోహద పడిందని, టిడిపి జనసేన బిజెపి కూటమి ఏర్పడటం, వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకా లు అమలు చేస్తామని, సూపర్ సిక్స్ లాంటి పథకాలు ప్రకటించడం ఈ కూటమికి బాగా లాభించిందని, అత్యధిక సీట్లు అత్యధిక ఓట్లు రావడానికి దారి తీసింది అన్నారు. దేశమంతా ప్రజలు బిజెపిని ఓడిస్తే రాష్ట్రంలో మతోన్మాద బీజేపీ పెరుగుదలకు టిడిపి కూటమి కట్టడం దోహద పడిందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కేంద్రంలో స్వతంత్ర శక్తి లేకపోయినా ఏపీ, బీహార్ చంద్రబా బు నీతిష్ కుమార్‌ల అండతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రమాణ స్వీకారం నుంచే తన నిరంకుశ, మతోన్మాద చర్యలనుప్రారంబి ంచిందని అన్నారు. ఈ మతోన్మాద చర్యలను ఆంధ్రలో విస్తరించకుండా అడ్డుకునేందుకు వామపక్షాలతో కలిసి ఉద్యమాలు సాగిస్తామని అన్నారు. అలాంటి ప్రజా ఉద్యమాలే సిపిఎంను స్వతంత్ర శక్తిగా ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ జిల్లాలో ఎన్నికలలో పార్టీ నిర్వహించిన కృషి వివరించి భవిష్యత్ కర్తలను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, దగ్గుబాటి సోమయ్య, ఎం. రమేష్, ఊసా వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు పై స్పందించండి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ప్రైవేట్ హాస్పిటల్స్ క్లినికల్ లేబరేటరీ స్కానింగ్ సెంటర్స్ యాజమాన్యం మంగళవారం ఎస్పి ను కలిసి సమస్యలపై అర్జీ ఇవ్వటం జరిగింది. గత సంవత్సర కాలంగా బాపట్లలోని నేర చరిత్ర కలిగిన కొంత మంది సభ్యులు ముఠాగా ఏర్పడి మా ప్రైవేట్ హాస్పిటల్స్ ఫిజియోథెరపీ సెంటర్స్ క్లినికల్ ల్యాబ్స్ స్కానింగ్ సెంటర్స్ పైన తప్పుడు కథనాలను వాట్సప్ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ స్వతంత్ర పేపర్స్ నందు ప్రచురిస్తున్నారు. దీనిపై స్థానిక డి ఎం హెచ్ ఓ తగిన చర్యలు తీసుకుంటూ అన్ని విధాల అర్హత కలిగినటువంటి వారికి మాత్రమే ఆయా సంస్థలను నిర్వహించడానికి అనుమతిని ఇస్తున్నారు లేని వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు అయినప్పటికీ స్థానిక నేర చరిత్ర కలిగిన ఈ ముఠా అన్ని పర్మిషన్స్ ఉన్నటువంటి హాస్పిటల్స్ ల్యాబ్ స్కానింగ్ సెంటర్స్ పైన బ్లాక్ మెయిలింగ్ చేస్తూ అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు లేకుంటే ఆయా సంస్థల యొక్క గుడ్ విల్ ని దెబ్బతీ స్తున్నారు. ఇటువంటి వారిపై తగిన కఠినమైన చర్య లు తీసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ తక్షణమే ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆజ్ఞాపిస్తూ బాప ట్లలోని వైద్యరంగంలో సభ్యులందరికీ గట్టి రక్షణ చట్టప రమైన సహకారం ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ బాపట్ల ప్రెసిడెంట్ డాక్టర్ హక్, సెక్రటరీ డాక్టర్ మధు డేవిడ్, బాపట్ల ఫిజియో థెరపీ అసోసి యేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మధు ఇతర యాజమాన్యం పాల్గొన్నారు.

## అనుమతులు లేని పొగాకు బ్యారన్ కూల్చివేత



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కాకుటూరివారి పాలెం గ్రామంలో మార్టూరి వెంకట్రావు అనుమతి లేకుండా నిర్మించిన పొగాకు బ్యారన్ మంగళవారం కోటి రూపాయలు పంచాయతీ కార్యదర్శి ఎస్కె జాన్ బాషా ఆధ్వర్యంలో బ్యారన్ కూల్చివేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎస్కె జాన్ బాషా మాట్లాడుతూ మార్టూరు వెంకట్రావు పంచాయితీ, పొగాకు బోర్డు, హుడా అనుమతి లేకుండా పంచాయతీ స్థలంలో మార్టూరు వెంకట్రావు బిసి కాలనీ మధ్యలో బ్యారన్ నిర్మించడం వలన, దానివలన బీసీ కాలనీ ప్రజలకు తీవ్ర అనారోగ్యాలు వస్తాయని తమకు అర్జీ ఇవ్వటంతోఅనుమతి లేకుండా నిర్మించి నబ్యారన్ కూల్చి వేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఎస్కె జాన్ బాషా తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.



# అందరూ చదవాలనే లక్ష్యంతోనే 'నేను బడికి పోతా'



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: నిరుపేద విద్యార్థులందరూ డ్రాప్స్ కాకుండా మధ్యలోనే చదువు ఆగిపోకుండా ఉండేం దుకు రాష్ట్ర ప్రభుత్వం నేను బడికి పోతా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఈవో ఆర్‌డి బాల చెన్నయ్య అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కొత్తపట్నం బస్టాండ్‌లో విద్యా ర్థులచే ఏర్పాటు చేసిన మానవహారాన్ని ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ఒకటి తులసి కుమారి, ఎంఈఓ 2 పద్మావతిలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డి మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాలు లోపు బడి ఈడు పిల్లలు కేవలం బడుల్లోనే ఉండాలని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదం డ్రులు సహకారం అందించాలన్నారు. పాఠశాలల్లో డ్రాప్ అవుట్ సంఖ్య తగ్గించడం కోసమే ప్రభుత్వం మధ్యాహ్న భోజనం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్నదని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను ఉద్దేశించి కోరారు. తొలుత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సాయి కిషోర్ ఫయాజ్, భాను ప్రతాప్, జీవశాస్త్ర ఉపాధ్యాయలు ధనలక్ష్మి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ సెక్రటరీ హరిబాబు, సిఆర్పి శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం పై సమీక్ష సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జూన్ 27 నుంచి జూలై 24 వరకు ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకొనుబడుతుంది ఇందులో భాగంగా దశల వారీగా కార్యక్రమం నిర్వహించబడును. ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినం యొక్క స్లోగన్ తల్ల, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్యంతరం, అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు, కుటుంబ ప్రణాళిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణం. ఈ సందర్భంగా 25.06. 2024 తేదీన స్థానిక ఎన్జీవో హోం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేయుచున్న సూపర్వైజర్స్ కు ప్రపంచ జనాభా దినోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణాంకా అధికారి పి వేణు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై ప్రజలకు అర్హులైన దంపతులకు అవగాహన కల్పించాలని ప్రతి పీహెచ్సీ నందు కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతుల మీద ఎగ్జిబిషను ప్రతి సచివాలయము నందు కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై కార్నర్ ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జులై 11వ తేదీన ప్రతి పీహెచ్సీ నందు ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించవలసిన తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జులై 18వ తేదీ నుండి ఆగస్టు రెండో తేదీ వరకు జిల్లాలో జరుగు లేప్రసి కేసుల గుర్తింపు సర్వే ప్రతి పీహెచ్సీలో నిర్వహించాలని జిల్లా టీ బి, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ రమాదేవి తెలియజేసినారు అనుమానిత మచ్చలు ఉన్న వారిని గుర్తించి పరీక్షించవలసినదిగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో సిహెచ్ఓ మల్లికార్జున్, డిప్యూటీ డెమో బి మరియమ్మ,డీఎస్ఓ మార్గరెట్ సూపర్వైజర్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా నాగయ్య



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పెద్దారవీడు మండలం స్థానికవరం గ్రామానికి చెందిన ఉప్పలపాటి నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, ఆ మండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు నియామక పత్రం అందజేసినట్లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నాగయ్య తెలిపారు. విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల సమావేశ మందిరంలో జరిగిన ఏపీ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర సమావేశంలో ఈ నియామకం జరిగినట్లు నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అణగారిన పేద బడుగు బలహీనర్గాలకు అండదండగా ఉంటానని, ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం, సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు తనపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడుతూ పని చేస్తానని నాగయ్య తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల కార్మిక, రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ఈ బాధ్యతలు ఇచ్చిన బుల్లా రాజారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## 117జీవోను, సిపిఎస్ జిపిఎస్‌లను రద్దు చేయాలి

**- జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం వివిధ పాఠశాలలలో బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం 117జీవోను వెంటనే రద్దు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం యథాతథంగా తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు పాపబత్తిన నాగేశ్వరరావు మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం పనిచేసే సంఘం బిటిఏనే అని అన్నారు. సభ్యత్వంకు సహకరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి గొరిగే రంగారావు, రాష్ట్ర నాయకులు చిన్న వెంగయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గొరిగే లక్ష్మీ నారాయణ, రమణ, మల్లెబోయిన రామకృష్ణ, వేమవరపు హేబేలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల నిర్వహణకు తాత్కాలిక పొడిగింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలల సంక్షేమ, సంస్కరణలు, సేవలు, వీధి బాలల సంక్షేమం వారి సహకారంతో జువెనెలీ జస్టిస్ 2015, ప్రకారం సెక్షన్ 41 జేజే సిపిసి రూల్ 2016 అమెండ్మెంట్ యాక్ట్ 2021, అమెండ్మెంట్ రూల్ 2022, ఆంధ్రప్రదేశ్ గైడ్లెన్స్ ప్రకారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వతర స్వచ్ఛంద సంస్థల (బాలల వసతి గృహాలు) 20కు గాను 13 ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు నిర్వహించుటకు గాను కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, ప్రకాశం జిల్లా వారు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించుటకు గాను తాత్కాలిక పొడిగింపు ఉత్తర్వలు జారి చేసియున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నందు నిర్వహించుచున్న 13 ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల యాజమాన్యం వారిని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం 2వ అంతస్తులో జిల్లా పర్యవేక్షణ అధికారి, (డీపీవో) కార్యాలయం నందు జిల్లా బాలల సంక్షేమ కమిటీ ప్రకాశం జిల్లా, ఛైర్‌పర్సన్, వేము రామాంజనేయులు డి.బాల ప్రభాకర్ (డిపిఓ), జిల్లా పర్యవేక్షణ అధికారి, కె.శేఖర్ బాబు బాలల సంరక్షణ అధికారి,(ఇన్స్టిట్యూషనల్ కేర్) జిల్లా బాలల సంరక్షణ విభాగం వారి సమక్షంలో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారు జారీ చేసిన తాత్కాలిక పొడిగింపు ఉత్తర్వులను, ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల



యాజమాన్యానికి జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ అందజేశారు. ప్రభుత్వ, ప్రభుత్వతర స్వచ్ఛంద సంస్థలు నిర్వహించూ యాజమాన్యం ప్రతి ఒక్కరూ జేజే యాక్ట్ చట్టంను అనుసరించి ప్రతి ఒక్కరు చట్టంలోనీ అంశాలను అవగాహన కలిగి ఉండాలని, యాక్ట్‌ను అనుసరించి హెూమ్‌లో ఆశ్రయం పొందుతున్న బాలలు రక్షణ, సంరక్షణ కల్పించాలని అవసరమైనా ప్రతి ఒక్కరికి సహకారం ఉండాలని, మరింత బాధ్యతతో నిర్వర్తించాలని జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ వి.రామాంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రకాశం మార్కాపురం రెవెన్యూ డివిజన్ లోని ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజక వర్గంలో గల త్రిపురాంతకం మండల సమస్యలపై తెలుగుదేశం ప్రభుత్వం దృష్టిచారించి అభివృద్ధి పనులు చేపట్టాలని మండలంలోని 24 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేక 2009 నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సా ర్లు అధికారం చేపట్టిన ఆ తర్వాత తెలుగుదేశం మరల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటికీ అధికారులను నాయకులు వారి వ్యక్తిగత ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత నుంచి గ్రామాల్లోని ప్రధానమైన సమస్యలను యధావిధిగా వదిలేయడం వల్ల రహదారులు సరిగా లేక రాకపోకలకు మండలంలోని ప్రజలు మన అవస్థలు పడుతున్నారు. దీంతోపాటు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు పంచాయతీ నిధుల ద్వారా గ్రామాల్లోని అంతర్గత రహదారులు సిమెంటు రోడ్లుగా కొంతమేర వేశారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజా సంక్షేమం పేరుతో ప్రతి కుటుంబానికి ఆర్థికపరంగా నిధులను మళ్లింపు చేసి కొంతమేర ప్రజలకు ఉపయోగపడ్డారే తప్ప గ్రామాల్లోని లింకు రోడ్లు అంతర్గత రహదారులు. మురుగు కాలువలు నిర్మించలేకపోయారు దీంతో గ్రామాల్లో వీధులన్నీ మురుగు కాలువలతో దుర్వాసనతో కంపు కొడుతున్న వర్షాకాలంలో భరించక తప్పలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గణపవరంలోని ప్రధాన రహదారిని సిసి రోడ్డుగా వేయకపోవడం వల్ల గతంలో మాదిరి విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలుర పాఠశాల వరకు గుంతల మయం కావడంతో ఆ గ్రామానికి రవాణా సౌకర్యం చాలా కష్టంగా ఉందనిఇప్పటికైనా గతంలో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మతు చేసి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు వెంటనేచేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన ముందుగా గ్రామంలోని పౌరసరఫరాల శాఖ జాతి ఉపాధి హామీ పథకంలోని ఉద్యోగాలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని ఉద్యోగాలు పాఠశాలలో ఉంటుండే ఉద్యోగాలు నామినేటెడ్ పదవులపై ఉద్యోగాలపై దృష్టి పెట్టడం పార్టీలకు పరిపాటిగా మారింది అలా కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని మండల ప్రజలు ప్రభుత్వానికి తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి సాధిస్తారని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్‌లో మరియు కాలేజిలల్లో అధిక మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, అంతే కాకుండా అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలను ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారని, ఆయా స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ.మండల కమిటీ చీమకుర్తి మండల విద్యాశాఖాదికారి కె.శివాజీకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అధిక ఫీజులు వసూళ్లు చేసే ప్రయివేట్ స్కూళ్లు మరియు కాలేజీలు ఫీజులు తగ్గించి ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టే విధంగా మరియు పాఠ్యపుస్తకాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. జిల్లాఉపాధ్యక్షులు జి.దేవరాజు, మండల అధ్యక్షులు వాసుబాబు, మండల నాయకులు షేక్ నాగుల్ మీరా, ఇత్తడి శ్రీకాంత్, దుర్గా రావు తదితరులు ఉన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు - ఒకరికి గాయాలు



దర్శి, మేజర్‌న్యూస్: బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో యువకుడుకి గాయాలు అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. డీ.వి.ఎస్ నగర్‌కు చెందిన తిరువూయి పాటి సాయి పనులు నిమిత్తం దర్శి వెళ్లి తిరిగి వస్తుండగా డి.వి.ఎస్ కాలేజీ వద్ద బైక్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అతని కుడి కాలు విరిగింది. సమాధానం అందుకున్న 108 సిబ్బంది పైలెట్ నరేష్ బాబు, ఈ.ఎం.టి గౌస్ బాషా సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రుని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## చీమకుర్తి వి.ఆర్.ఏ.సుబ్బారాయుడు మృతి

**- నివాళులర్పించిన తహశీల్‌దారు సురేష్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి వి.ఆర్.ఏ.బత్తుల సుబ్బారాయుడు(68) గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో బత్తుల సుబ్బారాయుడు భౌతికాయాన్ని తహశీల్‌దారు ఎస్.సురేష్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు డిప్యూటీ తహశీల్‌దారు బొల్లాపల్లి సాయి, సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.ఐ.శివరామయ్య, వి.ఆర్.ఓ.,పి.మారుతి, వి.ఆర్.ఓ.,జి.శ్రీనివాసరావు, విఆర్ ఏలు ఏడుకొండలు, గిరి ఉన్నారు. బత్తుల సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రభుత్వం మట్టి ఖర్చుల కోసం తక్షణ సహాయం క్రింద రూ.15 వేలు అందజేశారు.

**– సంతాపం తెలిపిన చీమకుర్తి ఏ.పి.టి.ఎఫ్.శాఖ.....**

చీమకుర్తి మండల మాజీ విధ్యాశాఖాదికారి బత్తుల నాగేంద్రవదన్ తండ్రి బత్తుల సుబ్బారాయుడు మంగళవారం మృతిచెందారని, వారి కుటుంబానికి ఏపిటిఎఫ్ శాఖ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారిలో ఏపిటిఎఫ్ చీమకుర్తి శాఖ అధ్యక్షులు జె.యాకోబు, కార్యదర్శి హరిబాబు, స్టేట్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, ఏసుదాసు, డి.శ్రీనివాసరావు, గంగాధర్, ఆర్.శ్రీనివాసరావు, హెచ్ఎం జాలారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళామార్టు అవతవకలపై విచారణ జరిపించాలి

అద్దంకి, మేజర్ న్యూస్: మహిళామార్టు పేరుతో పొదుపు మహిళల నుంచి వసూలు చేసిన నిధులు అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని మెప్మా రిసోర్సు పర్సన్లు, ఆఫీసు బేరర్లు పురపాలక కమిషనర్ ఎం సత్యనారాయణకు మంగళవారం ఫిర్యాదు చేశారు. పురపాలక కార్యాలయం వద్ద కమిషనర్ ను ఆర్పీలు, ఓబీలు కలిసి వినతిపత్రం అందించారు. రెండు సంవత్సరాల క్రితం ఒక్కో సభ్యురాలి నుంచి రూ.150ల చొప్పున మొత్తం సుమారు 10.50 లక్షలపెట్టుబడితో 'జగనన్న మహిళామార్టు' ప్రారంభించారని, ప్రతి ఏటా ఆడిట్ జరిపించి, లాబాలను సభ్యులకు పంపిణీ చేస్తామని చెప్పారు. అయితే రెండేళ్ల నుంచి లాభనష్టాల గురించి వివరించకుండా, సీఎంఎం ఏకపక్ష నిర్ణయాలతో సభ్యులను, ఆర్పీలను, ఓబీలను ఇబ్బంది పెడుతుందని కమిషనర్ కు వివరించారు. సభ్యుల పెట్టుబడి నిధులతో సరుకులు ఏర్పాటు చేసిన తర్వాత బహిరంగ మార్కెట్ కంటే అదనపు ధరలు వసూలు చేశారన్నారు. అదేమంటే ప్రతి ఆర్పికి లక్ష్యాలు నిర్దేశించి అమ్మకాలు చేయించారన్నారు. ప్రస్తుతం మార్ట్ లో సరుకులు ఖాళీ అయ్యాయని, పెట్టుబడి నిధులు ఏమయ్యాయో సంబంధిత అధికారికే తెలుసని వివరించారు. దీని గురించి ప్రశ్నిస్తే తిరిగి ఎదురుదాడి చేస్తున్నారని, సామాజిక అంశాలను వెలికి తీస్తూ



రాజకీయపార్టీల రంగులు పులుముతున్నారన్నారు. పెట్టుబడి నిధులతో పాటు ఇప్పటి వరకు సుమారు రూ. 14 లక్షల వరకు నిధులు గోల్ మాల్ జరిగినట్లు కమిషనర్ కు వివరించారు. తక్షణమే ఈ అంశంపై విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ సత్యనారాయణ స్పందిస్తూ మెప్మాపీడీతో మాట్లాడిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని, మహిళాసభ్యులు ఆందోళన చెందవద్దని సూచించారు.

# గోపి కృష్ణ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు



బాపట్ల, కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉద్యోగం చేసుకోవడం కోసం పోరుగు దేశం వెళ్లి ఉద్యోగ నిర్వహణలో కిరాతకుల చేతుల్లో మృతి చెందిన దాసరి గోపికృష్ణ కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం తోడుగా ఉంటుందని తాము అందరం అండగా నిలుస్తామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజ కవర్గం కర్లపాలెం మండలం యాజలి గ్రామా నికి చెందిన గోపికృష్ణ అమెరికాలో అగంతుకుల చేతిలో అతి కిరాత కంగా మృతి చెందిన సంగతి తెలుసుకున్న నరేంద్ర వర్మ తక్షణమే ఆ రోజే పార్టీ నాయకులను గోపి కృష్ణ నివాసా నికి పంపించి మృతుడి తల్లితండ్రు లను, కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా నిలు స్తామని ఆమె ఇచ్చారు. రెండు రోజులుగా వ్యక్తిగత కారణాలతో అందు బాటులో లేకపోవడంతో బాపట్ల చేరుకున్న ఎమ్మె ల్యే నరేంద్ర వర్మ రాజు గారు మంగళవారం గోపి కృష్ణ నివాసానికి చేరుకొని శోకం ధ్రంలో ఉన్న తల్లితం డ్రుల ను మనసుకు హత్తుకు ని ఓదార్చారు. అమెరికాలో బాప ట్ల యువకుడు మృతి చెం దిన విషయాన్ని తెలు సుకు న్న తెలుగుదేశం పార్టీ అది . నేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంట నే కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా నిలుస్తామని హామీ ఇచ్చా రన్నారు. బాపట్ల నియోజ కవర్గం చెందిన వివిధ ప్రాంతా లలో ఉన్న యువత అనేక దేశాలలో ఉద్యోగ అవకా శాలు వెతుక్కు ంటూ ఉద్యోగాలు చేసుకుం టున్నారని వారందరూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉద్యో గాలు చేసు కుంటూ ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యు లతో మాట్లా డుతూ ఉండాల న్నారు.అమెరికా ప్రభుత్వం గోపికృష్ణ అని హత్య చేసిన యువకుడిని అరెస్టు చేసినట్లు ప్రకటించిందని, మృతుని కుటుంబానికి గోపి కృష్ణ లేని లోటును తీర్చలే మని తమంత బిడ్డలుగా తోడుగా నిలు స్తామని ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్ర మంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దకే పింఛన్లు

## బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పేద ప్రజలకు అందిస్తున్న భద్రత పింఛను మొత్తాన్ని జులై నెల నుంచి రూ.4 వేలకు పెంచుతున్నారని వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు(చిన్ని)తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా లబ్దిదారుల ఇంటివద్దకే ఈ మొత్తం అందిస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో విడతల వారీగా రూ 2 వేల పింఛను రూ 3 వేలకు పెంచటానికి అయిదేళ్ల పట్టిందని,అధికారం చేపట్టిన 15 రోజుల్లోనే పింఛను మొత్తాన్ని ఒకే సారి రూ.వెయ్యి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడునికి దక్కిందన్నారు.ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించిన బకాయిల మొత్తం కలిపి జులైలో ఒక్కో పింఛనుదారుకు రూ.7 వేలు అందిస్తారని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛను రూ.6 వేలకు పెంచు తున్నారని,మొత్తం 65.30 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరుతుంద న్నారు.పించను మొత్తం పెంపు వల్ల ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా రూ.819 కోట్ల మేర భారం పడుతుం దన్నారు. ప్రస్తుతం చెల్లించాల్సిన బకాయిల భారం రూ.1,650 కోట్లు,వైకాపా హయాంలో పించన్ల కోసం ఏడాదికి రూ.22,273.44 కోట్లు ఖర్చు కాగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో రూ 33,099,72 కోట్లు వ్యయమవు తోందని మల్లికార్జున రావు తెలిపారు.

# జన రంజిత పాలన...

# కలెక్టర్ బాషాకు అభినందన

బాపట్ల, మేజర్‌న్యూస్: జన రంజిత పాలన అందించిన కలెక్టర్ రంజిత్ బాషాను బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం ప్రశంసించింది. పటిష్టమైన పరిపాలన వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కొనియాడింది. కర్నూలు కలెక్టర్ గా బదిలీ అయిన బాషా ను ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు. బాపట్ల జిల్లాకు ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. కృష్ణమ్మ ఒడిలో సరికొత్త పరిపాలన ఒరవడి కి శ్రీకారం చుట్టారని కలెక్టర్ బాషాను పలువురు ప్రశంసించారు. పనిచేసింది ఏడాది కాలమే అయినా కృష్ణాజిల్లా ప్రజల్లో ఆయన స్థానం మరువలేనిది. సమర్థత కలిగిన అధికారిగా సాధించిన విజయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున బాపట్ల జిల్లా కలెక్టర్ గా రంజిత్ బాషా బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన రంజిత్ బాషా ఆ జిల్లాలో ఏడాది పాటు బాధ్యతలు నిర్వహించారు. కృష్ణాజిల్లాలో ఆయన విశిష్ట సేవలు అందించారు. సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసి ఆ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారు. గ్రామదర్శిని కార్యక్రమం ద్వారా అనేక ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించి పరిపాలనలో ఒక వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టారు బాషా. వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు చేరువగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశారు ఆయన. నిత్యం ప్రజలతోనే మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారంలో అనతి కాలంలోనే జిల్లా పరిపాలన అధికారిగా కృష్ణాజిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. బాపట్ల జిల్లా ఆవిర్భవించి సరిగ్గా ఏడాది పూర్తయిన తర్వాత రెండో ఏడాదిలో ఈ జిల్లా కు రెండో కలెక్టర్ గా రంజిత్ బాషా బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేసుకున్న బాషా ఈ జిల్లా అభివృద్ధిపై కూడా ప్రత్యేక చొరవతో అగ్రగామిగా నిలపటంలో విశేషంగా కృషి చేశారు. జిల్లాలో ప్రధాన సమస్యల పరిష్కారంలో తన సమర్థత చాటుకున్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేసే క్రమంలో ప్రజల భాగస్వామ్యం తో నిర్మాణాత్మకమైన సేవలందించారు. సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేసి సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారు. కలెక్టర్ రంజిత్ బాషా అభినందన సభలో జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డిఆర్ఓ సత్తిబాబు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణాలు కూల్చివేతపై బాధితుల ఆందోళన

## హైవే గుత్తేదారులపై గ్రామస్థుల ఆగ్రహం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మైదుకూరు నుండి సింగరా యకొండ వరకు నిర్మిస్తున్న 167బి జాతీయ రహదారి నిర్మా ణంలో భాగంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా రెవెన్యూ సర్వే చేయకుండా హైవే గుత్తేదారుల సిబ్బంది దౌర్జన్యంగా స్థానిక ముస్లింకాలనీ సమీపంలో గఫూర్ అనుమైనార్టీ పేదకుటుంబానికి చెందిన వ్యక్తి గతంలో రేకులగది నిర్మిం చుకుని చిరువ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తుండగా జాతీయ రహదారి నిర్మాణంలో రేకులగది మొత్తం కోల్పోతుండగా ఎటువంటి నష్టపరిహారం అంచనా వేయకుండా రెవెన్యూ రికార్డుల సర్వే లేకుండా మంగళవారం హైవేగుత్తేదారుల సిబ్బంది ప్రొక్లెయినర్లతో రేకులగది మొత్తాన్ని ధ్వంసంచేసి కూల్చివేయడంపై భాదితుడు ఆందోళన వ్యక్తంచేసి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా గుత్తేదారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడంపై హైవేసిబ్బంది మీద ఆగ్రహం వ్యక్తంచేశారు. విషయంపై మండల సర్వేయరును వివరణ అడగ్గా రెవెన్యూసర్వే చేయలేదని ఎటువంటి మార్కింగ్ ఇవ్వలేదని రెండురోజుల్లో సర్వేరికార్డు పరిశీలించి హైవేవారికి నివేదిస్తామని అదేవిధంగా హైవే నిర్మాణదారులకు ఎటువంటి నిర్మాణాలు తొలగించరాదని తెలిపినట్లు అన్నారు. రేకులగది నిర్మాణం తొలగించడంపట్ల ఆందోళన వ్యక్తంచేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు బాధితుడు గఫూర్ తెలిపారు.

# హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు: జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్






ఒంగోలు, మేజర్‌న్యూస్: హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్ తెలియజేశారు. ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏఎస్పీ కేసుకు సంబంధించిన వివరాలను పూర్తిగా తెలియజేశారు. ముద్దాయిలు ధ్రువ్ చంద్ర వర్మ ఏకుమార్ (36) సంత నూతలపాడు మండలం, ఇందిరా నగర్, పేర్నమిట్ట, రాం చరణ్ (34) మహదేవ్ ఘాట్, బలరాంపూర్, ఉత్తర ప్రదేశ్‌వాసిలపే అరెస్టు చేసినట్లు తెలియజేశారు. ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన వినీత్ శ్రీ వాస్తవ అనే యువకుడిని పేర్నమిట్ట-మంగమూరు రోడ్‌లో రాం బాబు వెంచర్ దగ్గరలో ఉన్న సాగర్ కాలువ దగ్గర ధ్రువ్ చంద్ర వర్మ, రాం చరణ్ అనే ఇద్దరు వ్యక్తులు అతి కిరా తకంగా హత్య చేసి సాగర్ కాలువలో పడేశారు. ముద్దా యి ధ్రువ్ చంద్ర వర్మ ఉత్తర ప్రదేశ్ రాష్టానికి చెందిన వ్యక్తి. సుమారు 20 సంవత్సరాల క్రితం ఒంగోలు వచ్చి పివోపి (సీలింగ్) మేస్త్రిగా పనిచేస్తూ సుజాతనగర్ నందు నివాసం ఉంటూ తన రాష్ట్రం నుండి పివోపి పనుల కోసం మనుషులను తెచ్చి వారికి తన ఇంటి కింద రూమ్‌లో నివాసం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో హత్య జరగటానికి సుమారు 20 రోజుల ముందు మృతుడు వినీత్ శ్రీ వాస్తవ హైదరాబాద్ నుండి పనుల నిమిత్తం ముద్దాయి వద్దకు వచ్చి పనిలో చేరి పని చేస్తున్నాడు. తన అన్న పెళ్లి ఉందని అడ్వాన్స్‌గా రూ 10,000 వేలు రుపాయల డబ్బులు కావాలని అడుగగా అతనితో ను వ్వు పనిలో చేరి ఒక నెల కూడా కాలేదు, నువ్వు ఆధార్ కార్డ్ కూడా ఇవ్వలేదు అప్పుడే అడ్వాన్స్ అడుగు తావా అన్నారు. అంతట మృతుడు ముద్దాయిలతో గొడవపడి నా గురించి మీకు తెలియదు, నేను గతంలో ముంబైలో రెండు మర్డర్లు చేశాను, మిమ్మల్ని చంపటం నాకు పెద్ద విషయం కాదని హెచ్చరించారు. దీంతో అతన్ని చంపా లని నిర్ణయించుకొని అదే రోజు అర్థ రాత్రి 12:30 గం టల సమయంలో మృతుడిను హతమార్చారు. ఈ హత్య కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన అడిషనల్ ఏఎస్పీ శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్పీ యం. కిషోర్ బాబు, ఒంగోలు టు టౌన్ సిఐ ఎస్. జగదీశ్, ఒంగోలు తాలుకా ఎస్ఐ ఎం. విజయ కుమార్‌ల ను సిబ్బందిలను ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ప్రత్యేకంగా అభినందించారు.